# నా కొడుకు పెళ్లి రండి

### జగన్?కు? డిప్యూటీ సీఎం భట్టి ఆహ్వానం



**టి మీడియా,మార్చి3,హైదరాబాద్:** వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్?ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మార్చి, 5న హైదరాబాద్?లో జరగనున్న తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని జగన్?కు వివాహ ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా జగన్ భట్టికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.


ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 30
సంచిక : 162
పేజీలు : 2

బుధవారం, మార్చి 04, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# బతికుండగానే డెత్ సర్టిఫికెటు

## భద్రచలం ఎల్ఐసీలో రూ.1.52 కోట్లు స్కామ్




### -పోలీసులకు ఫిర్యాదు..

**టీ మీడియా,మార్చి3, భద్రాచలం:** ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నకిలీ పత్రాలతో నిరుపేదలపై ఇన్సూరెన్స్ తీసుకుని.. ఆపై వారు చనిపోయినట్లుగా చిత్రీకరించి కోట్లు కాజేసినట్లు తెలిసింది. ఈ ఘరానా మోసం ద్వారా దాదాపు రూ.1.52 కోట్లను కాజేసినట్లుగా తేలింది.వివరాల్లోకి వెళ్తే.. అశ్వాపురం మండలానికి చెందిన కొంతమంది ఏజెంట్లు ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఎల్ఐసీ నిబంధనల్లో లొసుగులను ఆసారాగా చేసుకున్నారు. నేరుపేదల పేరిట నకిలీ పత్రాలతో పాలసీలు తీసుకున్నారు. అనంతరం వారు చనిపోయినట్లుగా తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించారు. అలా కోటిన్నర రూపాయలకు పైగా కాజేశారు. క్షేత్రస్థాయిలో విచారణ చేయాల్సిన యంత్రాంగం సైతం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం గమనార్హం.

### పోలీసులకు ఫిర్యాదు..

?అంతా అయిపోయి, ఖజానా ఖాళీ అయ్యాక గానీ ఎల్ఐసీ బ్రాంచ్ నిర్వాహకులకు అసలు విషయం బోధపడలేదు. అంతర్గత తనిఖీల్లో ఈ అక్రమాలు బయటపడటంతో లబోదిబోమంటూ వారు పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఇంత భారీ మొత్తంలో నగదు పక్కదారి పడుతున్నా ఉన్నతాధికారులు ఎందుకు గుర్తించలేకపోయారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. భద్రాచలం బ్రాంచ్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతుండటంతో పాలసీదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. బ్రాంచ్ అధికారుల సహకారం లేకుండా ఇంత పెద్ద మొత్తంలో స్కామ్ జరగడం సాధ్యమేనా? నకిలీ పత్రాలతో వెరిఫై చేయడంలో సిబ్బంది ఎందుకు విఫలమయ్యారు? ?సాధారణ ప్రజలకు క్లెయిమ్ రావాలంటే నెలల తరబడి తిప్పించే అధికారులు, ఈ కేటుగాళ్లకు ఎలా సహకరించారు? అనే సందేహాలను వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్నికల వాగ్దానాన్ని

# అమలు చేస్తున్న సర్పంచ్

**టి మీడియా,మార్చి3,బోనకల్:**ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని బోనకల్ గ్రామం తో పాటు పలు గ్రామాల ప్రజలను వానరాలు గత కొన్ని సంవత్సరాలుగా ముప్పు తిప్పలు పెడుతున్నాయి. ప్రధానంగా బోనకల్ చిరునోముల రావినూతల తదితర గ్రామాలలో వానరాలు వందల సంఖ్యలో ఉన్నాయి. మండల కేంద్రంలో వానరాలతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇళ్లల్లో ఉన్న ఆహార పదార్థాలను వస్తువులను దుస్తులను ఎత్తుకెళుతున్నాయి. చిన్నపిల్లలపై పడి కరుస్తున్నాయి. రోడ్డు వెంట వెళ్తుంటే కొన్ని కోతులు వెంటబడి కరుస్తున్నాయి.మండల కేంద్రానికి వివిధ రకాల పనులపై వచ్చే ప్రజల వెంటపడుతూ వానరాలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ప్రజలు కూరగాయలు, పండ్లు తీసుకెళ్తున్న, చేతిలో కవర్లు, సంచులు ఉన్న బలవంతంగా మీద పడి లాక్కొని పోతున్నాయి. ఈ క్రమంలో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా తనను గెలిపిస్తే బోనకల్ గ్రామంలో కోతుల బెడదను నివారిస్తానని సర్పంచ్ బానోతు జ్యోతి ఉపసర్పంచ్ బానోతు కొండ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఆ హామీ ప్రకారం విజయవాడకు చెందిన కోతులను పట్టేవారితో సర్పంచ్ బానోత్ జ్యోతి ఒప్పందం కుదుర్చుకున్నారు.ఒక్కొక్క కోతిని పట్టేందుకు రూ. 300 రూపాయలు చొప్పున ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం మంగళవారం సుమారు 250 కోతులను పట్టుకున్నారు. ఇటీవల కాలంలో బోనకల్ లో వానరాల ఆగడాలు విపరీతంగా



పెరిగిపోయాయి. గ్రామస్తులు వానరాల సమస్యను గ్రామపంచాయతీ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి ఉపసర్పంచ్ బానోతు కొండ, పాలకవర్గ సభ్యులు స్పందించారు. సర్పంచ్, ఉపసర్పంచ్ బానోతు జ్యోతి, కొండ ఆధ్వర్యంలో కోతులను పట్టే వారిని పిలిపించారు. కోతులను పట్టిస్తున్నారు. అయితే కొన్ని కోతులు బోనులోకి వచ్చినట్లే వచ్చి భయంతో పారిపోతున్నాయి.కొన్ని


మిగతా 2లో


# ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం

**టి మీడియా, మార్చి 3 , ఖమ్మం రూరల్** :ప్రతి సంవత్సరం మార్చి 3 నీ ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం గా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు, 2013 డిసెంబర్ 20 న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ మార్చి 3 ని ప్రపంచ వన్యపాణి దినోత్సవంగా ప్రకటించడం జరిగింది,దినియొక్క ముఖ్య ఉదేశ్యం అంతరించిపోతున్న జంతుజాలం వృక్షజాలం గురించి అవగాహన కల్పించడం మరియు వాటిని సంరక్షించటం వన్యప్రాణుల అక్రమ వేట వాణిజ్యాన్ని అరికట్టి జీవవైవిద్యాన్ని కాపాడటం దీని ప్రధాన లక్ష్యం,అందులో భాగంగానే ఈరోజు ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి అనే గ్రామంలో సైబీరియా దేశం నుంచి వస్తున్నటువంటి ఎర్ర బోలు కొంగల అను అరుదైన జాతిని కాపాడాలని ఉద్దేశం మేరకు ఆ గ్రామంలో ప్రజలకి వాటి పట్ల వాటి సంరక్షణ పట్ల అవగాహన కల్పించడం కొరకు వన్యప్రాణుల అవగాహన సదస్సు ర్యాలీ చేస్తూ ప్రజలకు వివరిస్తూ ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవాన్ని ఈ గ్రామం నందు జరుపుకోవడం జరిగింది ,ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా డివిజనల్ అధికారి ఎష్ట్ర కృష్ణ ప్రసాద్, కూసుమంచి రేంజర్ అధికారి డి శ్రీనివాస్ డిప్యూటీ రేంజర్ అధికారి కేవీ రామరావు సెక్షన్ అధికారి జూ డానియల్ బీట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు , చింతపల్లి గార్డు ఐన రాయపాటి రామకృష్ణ చింతపల్లి సర్పంచ్ అరెంపుల మరియమ్మ మాజీ సర్పంచ్ తోట జగన్, బి ఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షుడు ముత్యం కృష్ణారావు పెద్దలు తోట శ్రీను వాసురావు ,కొత్తపల్లి రాంబాబు తోట మహేష్ ,చేపల రాకేష్ పాల్గొన్నారు.





## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**టి మీడియా,మార్చి3,అశ్వారావుపేట :**స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో మల్లాయిగూడెంలో కొనసాగుతున్న జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరం ఆరవ రోజున వాలంటీర్లు గ్రామస్థుల కోసం పలు ప్రయోజనకర కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా నారాయణపురం పశువైద్యుడు డాక్టర్ వినయ్ పాల్గొని గ్రామంలోని పశువులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందించారు.అనంతరం పశువులకు కృత్రిమ గర్భధారణ ప్రక్రియను నిర్వహించి,విద్యార్థులు,గ్రామ రైతులకు పశుసంరక్షణలో పాటించాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా వివరించారు.తదుపరి వేరుసెనగ రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకొని సందేహాలను నివృత్తి చేశారు. జీవనియంత్రణ కారకాలలో ముఖ్యమైన ట్రైకోడెర్మాను వాణిజ్యపరంగా ఉత్పత్తి చేసే విధానం, దాని ప్రయోజనాలను యువ రైతులకు వివరించారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ వక్క ప్లేట్లు, గ్లాసులు, స్పూన్లు తయారు చేసే విధానాన్ని తెలియజేసి,భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణలో వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి. స్రవంతి, డాక్టర్ పి. ఝాన్సీ రాణి, డాక్టర్ శ్రీజన్ లు సమర్థవంతంగా నిర్వహించారు.



## వ్యవసాయ మోటార్ల లక్ష్యంగా దొంగతనాలు

### లబోదిబోమన్న రైతులు

**టి మీడియా,మార్చి3,గరిడేపల్లి:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని అబ్బిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీ పరిధి సుభాష్ నగర్ లో 20 వ్యవసాయ మోటార్ల వద్ద కేబుల్ వైర్లను పలువురు దొంగలు కత్తిరించుకుపోయారు. మంగళవారం ఉదయం పొలాలకు నీరు పెట్టేందుకు వెళ్లిన రైతులు ఈ విషయాన్ని గమనించారు. సబ్ మెర్సిబుల్ మోటారు నుంచి మెయిన్ బోర్డు వరకు ఉండే కేబుల్ వైర్లు కట్చేసి ఉండటాన్ని గమనించి స్థానిక రైతులు ఆందోళన చెందారు.మొత్తం 20 మోటార్ల వరకు లెక్క తేలాయని బాధిత రైతులు గాదె మల్లారెడ్డి, జానపాటి శంకర్,నంద్యాల రాము,కుసుమ సైదిరెడ్డి,కాంతారెడ్డి తదితరులు చెప్పారు.ఒక్కో మోటారు వద్ద 40 మీటర్ల కేబుల్ వైరు కట్ చేశారని, మీటరు కేబుల్ వైరు రూ.150 చొప్పున ఉందని, ఈ లెక్కన 20 మోటార్ల వద్ద సుమారు రూ.1లక్ష కేబుల్ వైర్లు కత్తిరించేశారని సదరు రైతులు చెప్పారు. గతంలో మూడుసార్లు కేబుల్ వైర్లు కట్ చేశారని, ఇది నాల్గోసారి అని పేర్కొన్నారు.

మూడుసార్లు ఇలాంటి సంఘటనలు జరగగా ఒకసారి పోలీసులకు ఫిర్యాదు చేశామని, ఒక్క దొంగని కూడా పట్టుకోలేదని, ఇకపై పోలీసులకు ఫిర్యాదు చేయదలచుకోలేదన్నారు. కరకట్టపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లయితే దొంగలు దొరుకుతారని, ఆ దిశగా పోలీసులు చర్యలు తీసుకోవటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. పంటలకు నీరు పెట్టాలంటే మళ్లీ ప్రతి మోటారుకు రూ.3,600 ఖర్చుచేసి కేబుల్ వైరు కొనాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పోలీసులు రాత్రి సమయాలో గట్టి నిఘా పెట్టి దొంగలను పట్టుకుని కేబుల్ వైర్ల చోరీలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

## జీపీ షాపింగ్ కాంప్లెక్స్ ల మరమ్మత్తులు



**టీ మీడియా,మార్చి03, సింగరేణి (కారేపల్లి) :** కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలోని షాపింగ్ కాంప్లెక్స్ మరమ్మత్తులకు పాలకవర్గం తీర్మానించింది. కారేపల్లి క్రాస్ రోడ్‌లో ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ శిథిలావస్థకు చేరుకుంది. ఈదశలో దానిని మరమ్మత్తులు చేయాలని పాలవర్గం ఆమోదం తెల్పటంతో షాపింగ్ కాంప్లెక్స్ ను మంగళవారం సర్పంచ్ ఇస్లావత్ రాజు, ఉపసర్పంచ్ ధనమ్మ, వార్డు సభ్యులు బుగ్గారపు ముఖర్జీలు పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా విడుదలైన నిధులతో షాపింగ్ కాంప్లెక్స్ కు సంబంధించి షెటర్లు, రిపేరు, భవనానికి సంబంధించిన ఇతర పనులు చేపట్టటం జరుగుతుందని సర్పంచ్ ఇస్లావత్ రాజు తెలిపారు.

# అడవుల రక్షణ ప్రజల భాగస్వామ్యంతో సాధ్యం

## కారేపల్లిలో వన్యప్రాణి దినోత్సవం

**టీ మీడియా,మార్చి03, సింగరేణి (కారేపల్లి) :** మానవ మనుగడకు చెట్లు, అడవుల రక్షణ ఎంతో అవసరమని వాటి సంరక్షణ ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమని కారేపల్లి రేంజ్ అధికారి అన్నారు. మంగళవారం ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం సందర్భంగా కారేపల్లి రేంజ్ కార్యాలయంలో అడవులు, వన్యప్రాణుల సంరక్షణ అవగాహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అధికారి మాట్లాడుతూ ఆరోగ్యం, వారసత్వం, జీవనోపాధిని సంరక్షించటం అనే నినాదంతో వన్యప్రాణి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పర్యవరణ సమతూల్యత కాపాడటంలో, మానవ జీవనానికి మద్దతు ఇవ్వటంలో వన్యప్రాణుల పాత్ర ఎంతో ఉందన్నారు. వన్య ప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛంధంగా భాగస్వాములు కావాలని కోరారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించి, మెరుగైన భవిష్యత్తు కోసం ప్రకృతిని, వన్యప్రాణులని రక్షించుకుందాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఆర్వో పీ.ఏప్రాపోడిటస్, డీఆర్వో అయేషాకుదూసియా, ఆఫ్ఎస్వో లు డీ.చక్రవరి, పీ.కిషోర్‌కుమార్, ఎఫ్‌బీవో లు ఉష, వీరన్న ,పద్మ ,సైదా, గాంధీ, పుష్పలత, నాగరాజు, సిద్ధారావు



బాపయ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.



## ఆర్డర్స్ తీసుకున్న సింగరేణి ఉద్యోగులు.

**టి మీడియా,మార్చి3,సత్తుపల్లి:** జేవిఆర్ఓసి ఉద్యోగులకు కెరీర్ గ్రోత్ స్కీం ద్వారా జేవిఆర్ఓసీలో 16 మంది ఉద్యోగులకు (హెడ్ ఓవర్ మన్ గ్రేడ్–ూా నుంచి గ్రేడ్–ూా1 పొందిన వారు 5 మందికి , ఓవర్ మన్ గ్రేడ్–దీ నుంచి హెడ్ ఓవర్ మన్ గ్రేడ్–ూా పొందిన వారు 7 మందికి అంతేకాకుండా టైం రేటెడ్ వేకెన్సీలను ద్వారా ఐదు గురు పదోన్నతి పొందినారు. కెరీర్ గ్రోత్ స్కీం ద్వారా కిష్టారం ఓసీ లో ఒకరికి వెల్డర్ కేటగిరీ – క్ష్మిఎ నుంచి కేటగిరీ–ఎ మరియు జె ఆర్ జె వి ఆర్ సి హెచ్ పి లో మెకానికల్ (ఫొరెమన్ ) గ్రేడ్ –దీ నుంచి–ూా ఒకరికి పదోన్నతులను కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన సత్తుపల్లి ఏరియా జీఎం శ్రీ చింతల శ్రీనివాస్ చేతుల మీద ప్రమోషన్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో జేవిఆర్ ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీ ఎన్విఆర్ ప్రహ్లాద్ జై వి ఆర్ ఓ సి, ప్రాజెక్ట్ ఇంజనీర్, శ్రీ,డి శ్రీనివాసరావు జె వి ఆర్, ఎస్ ఓ ఎం శ్రీ బి రాజేశ్వరరావు , ఓ సి ఎం జి. కళ్యాణ్ రామ్ ఏ ఐ టి యూ సి బ్రాంచ్ సెక్రటరీ శ్రీ సుధాకర్ గారు, ఐ ఎన్ టి సి, వైస్ ప్రెసిడెంట్, శ్రీ బి ,ఏ ఐ టి యూ సి పిట్ సెక్రటరీ శ్రీ గ్ నరసింహారావు , వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ కె శ్రీనివాస్ పాల్గొన్నారు.



## రోడ్డుకు పనులకు శ్రీకారం

**టి మీడియా,మార్చి3,బూర్గంపాడు:** మండలం సారపాక బసప్ప క్యాంపు లో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అంతర్గత రహదారి నిర్మాణానికి పాలకవర్గం శ్రీకారం చుట్టారు.... గత ప్రభుత్వం ఎన్నోసార్లు రోడ్డు నిర్మాణం చేస్తామని చెప్పడం జరిగింది కానీ పనులు జరగలేదు.

ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ గూగుల్ త్ కిషోర్ నాయక్, ఉప సర్పంచ్ కన్నీదారి రమేష్, పాలకవర్గ సభ్యులు చొరవతో రహదారి నిర్మాణం జరుగుతుంది. రహదారి నిర్మాణం నాణ్యత ప్రమాణాలు పాటించి రహదారి నిర్మాణం చేయాలని కోరుతూ పనులు వేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ ప్రాంత వాసులుహర్షం వ్యక్తం చేస్తున్నారు. పాలకవర్గానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

### ఎన్నికల వాగ్దానాన్ని

కోతులు మాత్రం ఆహారం కోసం వచ్చి బోనులో చిక్కుతున్నాయి. ఒక్క రోజుతో వానరాలను పట్టుకోలేమని విజయవాడకు చెందిన కోతులు పట్టే వారు చెప్తున్నారు. కోతులు పట్టే సందర్భంలో కొన్ని కోతులు భయంతో బోనులోకి రావని అటువంటి వాటికి కొంత సమయం ఇచ్చి మరల ప్రయత్నం చేయాలని కోతులు పట్టే వారు చెప్తున్నారు.ఈ సందర్భంగా బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ కొండ మాట్లాడుతూ కోతులను పట్టించడం చాలా ఖర్చుతో కూడుకున్నదని, ఈ ఖర్చు పంచాయతీ ఖర్చు కింద రాదని, గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను, వారి అభ్యర్థన మేరకు కోతులను పట్టించడం జరుగుతుందని తెలిపారు.ఇది భారీ ఖర్చుతో కూడుకున్న కార్యక్రమం అన్నారు. బోనకల్ గ్రామంలో కోతుల నివారణ కోసం పెద్ద ఎత్తున ఖర్చు వస్తుందని దాతలు సహకరించాలని వారు కోరారు. తమ శక్తి మేరకు వానకాల గ్రామంలో వానరాలను నివారించేందుకు కృషి చేస్తామని తెలిపారు. పట్టుబడిన వానరాలను సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, తెల్లాకుల శ్రీనివాసరావు, మోర్ల శ్రీనివాసరావు, తేళ్లూరి రమేష్, పాల్గొన్నారు.



## గుడిసెకు అగ్నిప్రమాదం

### ట్రాక్టర్‌తో మంటల నియంత్రణ

**టీ మీడియా,మార్చి3, సింగరేణి (కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి మండలం సింగరేణి గ్రామంలో గల ఇమ్మడి బజార్ ప్రాంతంలో మధ్యాహ్నం జరిగిన అగ్నిప్రమాదంలో రెడ్డబోయిన ఈరయ్యకు చెందిన గుడిసె పూర్తిగా దగ్ధమైంది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ ద్వారా నీటిని తరలించి స్థానికుల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అనంతరం అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పారు. ఘటనాస్థలానికి గ్రామ సర్పంచ్ మేదరి(టోనీ) వీర ప్రతాప్ చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ఈ ప్రమాదంలో ప్రాణనష్టం ఏదీ జరగలేదు. అయితే గుడిసెలో ఉన్న గృహోపకరణాలు, దుస్తులు పూర్తిగా కాలిపోయినట్లు తెలిసింది. అగ్నిప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



## శ్రీవెంకటసాయినగర్‌లో ఘనంగా హోలీ

**టీ మీడియా,మార్చి03, సింగరేణి (కారేపల్లి) :** హోలీ వేడుకలు కారేపల్లి వెంకటసాయి నగర్ కాలనీ వాసులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున.. కామ దహనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం.. చిన్నారులు , యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రంగులు పులుముకుంటూ హోలీ సంబరాలను జరుపుకున్నారు. శ్రీ వెంకట సాయినగర్ లో అందరూ ప్రభుత్వ ఉద్యోగులు ఉండటం, మంగళవారం ప్రభుత్వ సెలవు దినం కావడంతో హోలీ వేడుకలను జరుపుకున్నారు. చంద్రగ్రహణం ఉండటంతో మండలంలో ఇతర గ్రామాల్లో హోలీ వేడుకలు జరపలేదు, బుధవారం వేడుకలు జరగనున్నాయి. హోలీ వేడుకలలో శ్రీ వెంకట సాయినగర్ కాలనీ అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ రాంబాబు, ఈసం భాస్కర్, చాందావత్ లక్ష్మణ్, చందాబాత్ నాగేష్, పొదెం రాజు, బొల్లు హనుమంతరావు,భాగం సత్యనారాయణ, లక్ష్మణ్, రామారావు, ఈశ్వర్, నాగేశ్వరరావు, దుర్గయ్య, రామకఅష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.